

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 2, జనవరి 2024 | 16 పేజీలు


## కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం



**జిల్లా వ్యాప్తంగా అంబరాన్నింటిన సంబరాలు**
**కిక్కిరిసిన ఆలయాలు**

*ప్రభాతవాత, వరంగల్ :*


జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్స వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్త సంవత్సరానికి అంబురాన్నంటేలా సంబు రాలతో స్వాగతం పలికారు. డిస్కోలైట్లు, డీజే సౌండ్లతోఆంనందంగా గడిపారు. రాత్రి పన్నెండు గంటలకు కేక్

16లో...

## పార్లమెంట్‌పై పార్టీల....

# ఫోకస్

వివరాలు 2 లో..




**ఓరుగల్లులో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తు**

**సిట్టింగ్ సీట్ల కైవసం కోసం బిఆర్ఎస్ వ్యూహరచన**

**ఓరుగల్లుపై పట్టుకోసం బిజెపి యత్నాలు**

**అధికార కాంగెస్, బిఆర్ఎస్‌లో పెరుగుతున్న ఆశావాహుల సంఖ్య**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలపై తెలంగాణలోని ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. పార్లమెంట్ పోరులో గెలుపే లక్ష్యంగా అత్యధిక ఎంపి సీట్లను కైవసం చేసుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉండగా హన్మకొండ పార్లమెంట్ ఎస్సీ రిజర్వేషన్ కాగా, వరంగల్ పార్లమెంట్ ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన విషయం తెలిసిందే. ఓరుగల్లులో రెండు ఎంపి సీట్లపై దృష్టి సారించిన అధికార కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల కోసం కాంగ్రెస్ అదిష్టానం వేట మొదలుపెట్టగా ఇటీవలనే జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఘోర పరాజయం చవిచూసిన గులాబి పార్టీ సిట్టింగ్ ఎంపి స్థానాలను ఎలాగైనా కైవసం చేసు కోవాలని వ్యూహ రచన చేస్తుండగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సైతం ఓరుగల్లు ఎంపి.. సీట్లను గెలువాలని వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఈ నెల 31తో స్థానిక సంస్థల పదవీకాలం పూర్తవు తుండటంతో వెనువెంటనే మార్చిలో పార్లమెంట్ ఎంపిల గడువు పూర్తవుతుండటం వలన ముందుగా తెలంగాణ రాష్ట్రంలో లోకల్‌బడి ఎన్నికలు జరుగుతాయా..? పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయా...? అనే సందేహాలు ఉన్నాయి. కాగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫేస్టోల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిన విషయం విధీతమే. రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు మరో ఆరు నెలలు వాయిదా పడవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. సర్పంచ్‌ల స్థానంలో కార్యదర్శుల పాలన పెడతానని రిజర్వేషన్ల పెంపు తర్వాతనే స్థానిక సంస్థలకు వెల్లాలనే ఆలోచనతో ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఫిబ్రవరి చివరి వారంలో కాని మార్చి, మొదటి వారంలో కాని లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నట్లు ఊహానాగాలు వెలువడుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమీషన్ సైతం పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ కోసం ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘాలకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అధికారులు సైతం పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీలలో రోజు రోజుకు ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. హన్మకొండ పార్లమెంట్ ఎంపి టిక్కెట్ కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, అద్దంకి దయాకర్, దొమ్మటి సాంబయ్య, ప్రొఫెసర్ గాదె దయాకర్, నమిండ్ల శ్రీనివాస్‌లు టిక్కెట్ దక్కించుకోవడం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా సిరిసిల్ల రాజయ్య అద్దంకి దయాకర్‌ల పేర్లు బలంగా వినపడుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్‌రతో వర్దన్నపేట మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ

## మేడారానికి పోటెత్తిన....

# భక్తజనం



**సౌకర్యాలు లేకపోవడంతో భక్తుల అవస్థలు**
**నిధులు తగ్గించగ పనుల వద్ద నీటి పారుదల అధికారులు సతమతం**
**రోడ్డుపై గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇక్కట్లు**
**బుధ, గురువారాల్లో క్యూలైన్ ఏర్పాటు చేసే అవకాశం**
**వాహనాలతో రద్దీగా మారిన చిలకలగుట్ట రోడ్డు**
**పోలీసుల సేవలను పెంచితేనే ట్రాఫిక్ నివారణ**

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర సమీపిస్తుండగా భక్తుల రద్దీ పెరుగుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో గద్దెలపై కిక్కిరిసి పోతున్నారు. ఇది వరకు ఆది, బుధ, గురు రోజులలో మాత్రమే భక్తులు మేడారాన్ని సందర్శించేది. మొక్కులు సమర్పించి వెళ్లేది. కానీ ఈ సారి మాత్రం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజులు జరిగే జాతరకు మహాశుద్ధ పౌర్ణమిని పురస్క రించుకుని నిర్వహించే జాతరకు ముందస్తుగానే భక్తులు తరలి వస్తున్నారు. దీంతో గద్దెల ఏరియా ఐటిడిఏ క్యాంపు ఆఫీసు అంతా నిండు కొని ఉంటుంది. నెల రోజుల

2 లో..

## ఉత్పత్తి పెంపునకు...

# ప్రణాళికలు

9 పేజీలో...





**వచ్చే ఆర్ధిక సంవత్సరంలో మెరుగైన ఉత్పత్తి నష్టాలను అధిగమించుటకు చర్యలు**
**సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు**

*భూపాలపల్లి, ప్రభాతవార్త*

భూపాల పల్లి ఏరియా గనులలో ఉత్పత్తి సామార్థ్యంను పెంచు టకు ప్రణాళి కలను రూపోందించటం జరిగిందని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస రావు అన్నారు. నూతన సంవత్సరం ను పురస్కరించు కొని కార్మి కులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయ కులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్ధిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 మాసాల్లో 3536000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 2274008 టన్నులు ఉత్పత్తి చేసి 64 శాతం నమోదు చేశామన్నారు. కాగా గత నెలలో 486000 టన్నులకు

# పార్లమెంట్‌పై పార్టీల ఫోకస్

మొదటి పేజీ తరువాయి :

వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య, కడియం కావ్యలు టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ హనుమకొండ ఎంపి స్థానాన్ని దక్కించుకోవాలని అందుకు గెలుపు గుర్రాల కోసం అన్వేశిస్తుంది. బిజెపిలో పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు గుండె విజయరామారావు ప్రయత్నం చేస్తుండగా అదిష్టానం మాత్రం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగను బరిలో దింపాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వరంగల్ పార్లమెంట్ విషయానికి వస్తే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు అధికంగానే ఉన్నారు.



మాజీ ఎంపి బలరామ్‌నాయక్, నెహ్రూనాయక్, బెల్లయ్యనాయక్‌తో పాటు తదితరులు ఎంపి నుంచి టిక్కెట్ దక్కించుకోవడానికి కాంగ్రెస్ అదిష్టానం చుట్టు, ఢిల్లీ పెద్దల చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నారు. బిఆర్ఎస్‌లో సైతం వరంగల్ పార్లమెంట్‌పై మాలోతు కవిత, రెడ్యానాయక్, ప్రొఫెసర్ సీతారాంనాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు బిఆర్ఎస్ ఎంపి టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా బిజెపి నుండి వరంగల్ పార్లమెంట్ స్థానం కోసం హుస్సేన్ నాయక్ బిజెపి నుండి ఖరారు అవుతుందని వరంగల్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి శ్రేణులు బహిరంగాగానే చెబుతున్నారు. ఏదేమైనా ఓ వైపు ఆశావాహుల సంఖ్య అధికంగా ఉండటంతో పార్టీలకు రెబల్స్ బెడద మాత్రం తప్పదన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అన్ని ఎంపి స్థానాలపై ఫోకస్ పెట్టి అత్యధిక స్థానాలను గెలిపించుకొని శ్రీమతి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఏ పార్టీ పట్టు సాధిస్తుందో వేచి చూడాల్సిందే.

# మేడారం పనుల్లో ఆలస్యం అయితే బాగుండదు..!

మేడారం, ప్రభాతవార్త :

మేడారం పనుల్లో ఆలస్యం అయితే బాగుండదు అని, ఇప్పటికే భక్తుల రాక పెరిగిందని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మేడారం, బయ్యక్కపేట జాతర పరిసరాల్లో పర్యటించారు. జంపన్నవాగు, ఊరట్టం ఏరియా, ఆర్టీసీ వై.జంక్షన్ నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. నార్లాపురం, కొత్తూరు ఏరియాలలో గుర్తించిన వీఐపీ పార్కింగ్ నుండి వీవీఐపీ పార్కింగ్ స్థలాలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. పనులు పురోగతిలోకి తేవాలని, పనులు ఎవరికైతే అప్ప గించారో వారితో ఒప్పందం ప్రకారం ప్రారంభి ంచమన్నారు. పార్కింగ్ స్థలాల వద్ద గల పొదలను తొలగించి చదును పనులు చూడా న్నారు. పొరుగు రాష్ట్రాల భక్తులు, వీఐపీలు వస్తున్నా రన్నారు. జాతర 40 రోజులే మిగిలిందని, ఆయా 9శాఖల అధికారులు ఎప్పటి కప్పుడు పనుల పురోగతిని నివేదిక పంపించాలన్నారు.

-జాతర పనులపై సమీక్ష నిర్వహణ

ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో పనులపై సమీక్షను నిర్వహించారు. ఇప్పటికి పరిశీలన పనులు కూడా పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెలు, జంపన్నవాగు, చిలకలగుట్ట ఏరియాలలో భక్తులు రద్దీగా ఉంటారు. గత వారం కిందటే పనులను ఆలస్యం చేయవద్దని మంత్రి సీతక్క





ఆదేశించడం జరిగిందని, మళ్ళీ వచ్చే సరికి పనుల్లో ఆలస్యం కనిపిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. మీరు ఇలాగే నిర్లక్ష్యం చేస్తే బాధ్యత మీదేనని అన్నారు. ఏ పనులు చేసినా చెప్పడానికి ఏముంది అనే విధంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. దేవాదాయ శాఖ ద్వారా కేటా యించిన పనులైతే ఎక్కడ చేపట్టనట్లు కానరా వడం లేదన్నారు. ఈ విషయంపై ఈవోను ప్రశ్నించారు. పనులపై ఏమీ చెప్పలేక నీళ్ల నమిలారు.

-బయక్కపేట పనులపై శ్రద్ధ చూపండి

సమ్మక్క పుట్టింటి గ్రామం అయిన బయ్యక్కపేటను సందర్శించారు. సమ్మక్క దేవత గద్దెల వద్ద ఆలయం వద్ద శుభ్రంగా పనులు చేయించాలని పరిశీలించారు. జాతర సమీ పిస్తుందని పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామ స్తులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే చెప్పాలని పూజార్లను అడిగారు. ఇంకా పనులే ప్రారం భించలేదని తాము చెప్పిన సమస్యలను అధికారులు గతంలో కూడా పట్టించు కోలేద న్నారు. ఆలయం చుట్టూ, గద్దెల చుట్టూ పనులు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో వెంకయ్య, పీఆర్‌డీ రవీందర్, ఏఈ భిక్షపతి, ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు



వెంకటేశం, రఘువీర్, ప్రమోద్, నీటి పారుదల శాఖ అధికారులు, బయ్యక్కపేట గ్రామస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# హ్యాపీ న్యూ ఇయర్ జోష్

-ప్రత్యేకంగా చర్చిల్లో ప్రార్థనలు
-పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు
-పలు పార్టీల, యూనియన్ కార్యాలయాల్లో స్వీట్ల పంపిణీ
-ఆనందంలో యువత కేరింతలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:

పినపాక నియోజకవర్గంలో న్యూ ఇయర్ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్‌తో ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేకులు కట్ చేసి పంచి పెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనందంతో బాణా సంచాలు కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

-మణుగూరు ఎమ్మెల్యే నివాసంలో...

మణుగూరు ఎమ్మెల్యే తన నివాసంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు న్యూ



ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఎలాంటి కష్టాల బారిన పడకుండా కుటుంబంతో కలిసి ఆనందంతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తజనం

మొదటి పేజీ తరువాయి :



నెల రోజుల ముందుగానే భక్తుల రాకతో గద్దెల ప్రాంతం అంతా కిటకిటలాడుతుంది. ఊపిరి మెసలని విధంగా భక్తులతో కూడుకుని ఉంటుంది.

-భక్తులు పెరగగా ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం

జాతరకు నెల ముందుగానే భక్తులు ముందుస్తుగా వస్తున్నారు. దీంతో గద్దెల పరిసర రోడ్లన్ని జంపన్నవాగు ఏరియా నుండి గద్దెల వరకు వాహనాల రద్దీతో ఉంటుంది. మూడు లైన్‌లలో వాహనాలు వెళ్తున్నాయి. ఎక్కడ అంతరాయం ఏర్పడినా వాగు నుండి గద్దెల వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. జాతర ముందస్తుగానే ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతం పోలీసు అధికారులు మాత్రం గద్దెల ముందు ఏరియా, ఐటిడిఏ క్యాంపు ఆఫీసు ముందు భక్తుల రద్దీ లేకుండా సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా గద్దెల ముందు నుండి చిలకలగుట్ట రోడ్డంతా వాహనాలు నిండిపోతున్నాయి. వాహనాలు ఈ రోడ్డు నిండకుండా పార్కింగ్ ప్రదేశాల్లో నిలిచినట్లు అయితే భక్తులకు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఉంటుంది. ఈ క్రమంలో పార్కింగ్ స్థలాలను ప్రారంభించినట్లు అయితే వాహనాలు నిలిపేందుకు వీలు కలుగుతుంది.

-క్యూలైన్ ఏర్పాటు చేసే అవకాశం

భక్తుల రద్దీ పెరుగుతుండడంతో భక్తులందరూ గద్దెల వద్దకు వెళ్ళేందుకు క్యూలైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆది, బుధ, గురువారాల్లో కాకుండా ప్రతి రోజు కూడా భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి, పొరుగు దేశాల నుండి తరలి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో ఎండోమెంట్ అధికారులు ముందు చూపుతో క్యూలైన్‌ను ఏర్పాటు చేసి నట్లు అయితే భక్తులు పోటెత్తిపోకుండా ఉంటుంది. అంతే కాకుండా సమ్మక్క, సారలమ్మ దేవతలను ఇబ్బంది కలుగకుండా సులువుగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది.

## కన్నుల పండుగగా శోభాయాత్ర

పినపాక, జనవరి 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని బయ్యారం, పినపాక, గ్రామాల్లో శ్రీరామ జన్మభూమి అయోధ్య అక్షింతలతో భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పినపాక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు శ్రీరామ జన్మభూమి అయోధ్య అక్షింతలను భక్తులతో కలిసి ఊరేగింపుగా ప్రారంభించారు. రామాలయం ఆలయ ధర్మకర్త ఎర్ర ప్రగడ రామూర్తి ఇంటినుంచి యాత్రను ప్రారంభించారు. అదేవిధంగా ఇ.బయ్యారం గ్రామ పంచాయతీలో గల దుర్గమ్మ అమ్మవారి ఆలయం నుంచి మహిళా భక్తులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామాన్ని జపిస్తూ శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. అయోధ్య పూజిత శ్రీరామ అక్షింతలు గడప గడపకు చేరవేస్తూజనవరి 22న భక్తులు చేయవలసిన పూజా విధానాన్ని ప్రతి కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పగల గొప్ప శ్రీరామ మందిర నిర్మాణ ప్రాధాన్యత గురించి భక్తులకు కమిటీ సభ్యులు తెలియజేశారు. శోభాయాత్ర కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.



# చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**

క్రైస్తవ మతస్తులు చర్చిల్లో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, గురిజాల, క్రీస్తునగర్, రాజీవ్‌నగర్ కాలనీ, సూర్యపేటతండా, జోజి పేట, పాపయ్యపేట గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి నుండి 2023కు వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతించారు. అలాగే ప్రత్యేక కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ సందర్భంగా చర్చి పాదర్ తుమ్మ యాగరెడ్డి, పాస్టేట్ చైర్మన్ సహోదర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొత్త జీవితాన్ని ప్రారంభించాలన్నారు. ఇందుకు యేసు క్రీస్తు చూపిన మార్గం ఎంతో మంచిదన్నారు. నేటి




యువత వ్యసనాలకు దూరంగా ఉండి సన్మా ర్గంలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్‌గౌడ్, పాస్టేట్ సెక్రటరి గోపు శ్రీనివాస్‌రెడ్డి, బండారి భిక్షపతి, గట్ల రవీందర్, గట్ల హానోక్, శంకేషి రంజిత్, స్వప్న, మంజుల, సుభాషిణి, సాంబయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

# గురిజాల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గొడిశాల శ్రీను

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

గురిజాల కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా గొడిశాల శ్రీనివాస్‌గౌడ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 నూతన సంవత్సర సందర్భంగా నర్సంపేట మండల గురిజాల గ్రామంలో గౌరవ అధ్యక్షులు గొడిశాల సదానందంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కాకతీయ ఆటో యూనియన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా గొడిశాల శ్రీనివాస్‌గౌడ్



ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఉపా ధ్యక్షులుగా మడికొండ రాజు, కార్యదర్శిగా పత్తిరి రాజు, సహాయ కార్యదర్శి సున్నపు శ్రీను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఆటో యూనియన్ సభ్యులు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృత జ్ఞతలు తెలి యజేశారు. ఆటో యూనియన్‌గా అభివృద్ధికి, సంక్షేమం కోసం పాటుపడుతానని, సమస్యలను పరి ష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో ఆటో యూనియన్ నాయకులు మర్ద రవి, శ్రీను, సార కొమ్మాలు, మంచిక రాంబాబు, సంపత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాల యం ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలలో పరకాల కాంగ్రెస్ ప్రభుత్వ నియోజకవర్గం శాసన సభ్యులు రేవూరి సునంద, ప్రకాష్‌రెడ్డి అన్నదా తలుగా, పుష్పాభిషేక దాతలు బెలిదె సత్యనారా యణ, నాగమణి, నామిరెడ్డి సీతారాంరెడ్డి, హేమేంద్రా దేవి, హరీష్‌రెడ్డి శ్వేత,, నామిరెడ్డి కలకోట వెంకట్రావు, ఫణికుమార్, డాక్టర్ శీతల్, నాతి శ్రీనివాస్‌గౌడ్, నిఖిలేష్, అభిలాష్లచే ఆలయ చైర్మన్ అల్లుడు ఫనికుమార్ గర్భగుడిలో స్వామివారికి పూజలు జరుపగా మండపంలో శిరస్సు పై స్వామివారిని ధరించి ప్రదర్శనలు చేస్తూ గజస్థంబం ముందు పడిమెట్లపై స్వామివారిని ఆశయం చేయగా పడిపూజ నిర్వాహకులు కేరళ అయ్యప్ప దేవాలయ గురుస్వామి నాంభూద్రి పడిపూజా కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్త, వంగేటి గోవర్ధన్‌గుప్త, చింతల కమలాకర్‌రెడ్డి, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగిరికొండ వేణుగోపాల్‌గుప్తా, పాలకుర్తి శ్రీనివాస్‌గుప్తా, ఇరుకుల్ల వీరలింగం, పిన్న రామనాథం, దొడ్డ వేణుగుప్తా పాల్గొన్నారు.

## డ్రంక్అండ్ డ్రైవ్‌లో 15మందిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం ఉదయం నుండి రాత్రంతా ముమ్మరంగా వాహనాల తనిఖీ చేయడం జరిగిందని ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందస్తుగా గట్టిబందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రయాణికులు రోడ్డుభద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు.

## నూతన క్యాలెండర్ అవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ ఎల్ఐసి ఎజెంట్ కూర శ్రీధర్,ఎల్ఐసి డెవల్మప్ మెంట్ మహిపాల్ రెడ్డి ఎల్ఐసి క్యాలెండర్‌ను అవిష్కరించారు.అనంతరం కేడిసిసి బ్యాంక్ క్యాలెండర్,డైరిని అవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,డైరెక్టర్ కమలాకర్ మ్యాన రవి,అంజయ్య,దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.కేడిసిసి బ్యాంక్ మేనేజర్ దామోదర్,బాలయ్య,వెంగళ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పతంగుల షాపును ప్రారంభించిన మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్



**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ వస్తున్న క్రమంలో పిల్లలు పెద్దలు ఆనందంగా పతంగులు ఎగురవేస్తారని ఆ క్రమంలో మాంజాతో జాగ్రత్తలు ఎగరవేయాలని నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో పాకాల రోడ్డు ఎయిరాపిఎస్ బొందబడి పక్కన పతంగుల షాపును సాంబయ్య గౌడ్ ప్రారంభించారు. మైదాన ప్రాంతల్లో మాంజాతో ఇబ్బందులు కలగకుండా పతంగులు మైదాన ప్రాంతాల్లో పతంగులను ఎగురవేయాలని ఒకరితో ఒకరు పోటీపడి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని బిల్డింగులపై నుండి పతంగులు ఎగరవేయొద్దని విశాల ప్రదేశాలలో వెళ్లి ఎగరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కార్యదర్శి నాంపెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండెం రతన్‌కుమార్, విద్యార్థి సంఘం నాయకులు ఉత్తంకుమార్, డివిజన్ నాయకులు సాయిపటేల్, తోగరు దేవేందర్, జీజుల కార్తిక్, ఎండి వాజిద్, సాంబరాజు, సుమన్, గొట్టెముక్కుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించిన నాయకులు



**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్లసంవత్సర వేడుకలు

### -ప్రతి గ్రామంలో కొత్త సంవత్సర సంబురాలు

**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారు జాము వరకు ఆంగ్లసంవత్సర వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మిట్టగడుపుల సాంబయ్య, సట్ల రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంగ్ల సంవత్సర వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ నైనాల నగేషన పాల్గొని కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకొని అలాయ్ బలాయ్ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆంగ్ల సంవత్సర వేడుకలు స్నేహితులు, బందుమిత్రులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.



# కాళేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

-దర్శనానికి తప్పని తిప్పలు.. -దర్శన సమయాల్లో మార్పుతోనే తోపులాట..!
-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తజనులు -అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను కోరుతున్న భక్తులు



**కాళేశ్వరం, జనవరి 1, ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

**-దైవ దర్శనానికి తప్పని తిప్పలు..**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వల్ల కాళేశ్వర ఆలయానికి మహిళలు, విద్యార్థినీల భక్తుల రద్దీ ఎక్కువగానే ఉందని చెప్పాలి. సెలవు దినాల్లో రెండు రాష్ట్రాల నుండి మహారాష్ట్ర, ఛత్తీస్ఘడ్ ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తరుచు దర్శనానికి ఇబ్బంది పడుతున్నామని భక్తులు వాపోతున్నారు. దర్శన సమయాల్లో మార్పు చేయడం వల్ల రద్దీ ఎక్కువగా ఏర్పడి దర్శన సమయానికి తోపులాట జరుగుతుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భక్తుల సౌకర్యార్థంను దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

## ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేత



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పున:నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన రంగు నరహరి రూ.51,116/-ల నగదును విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా విరాళం అందించిన వారిని శాలువాతో ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానింపజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కొట్టె శంకరయ్య, గౌరోజు చిన్న రామన్న, చీమల రాజు, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని, వారు అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విజయం సాధించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట సిరులు పండాలని, కార్మిక కర్షక వ్యాపార వాణిజ్య వర్గాల వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా దేవుడిని వేడుకుంటున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, చీమల రాజు, పసుల మొగిలి, కొట్టె ప్రభాకర్, జాగరి రాజబాపు, మేడిపల్లి కిరణ్, శశి, తోటపల్లి సంపత్, జాడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాటారం సిఐ రంజిత్ రావు



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేకు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలుసుకొని సిఐ పూలబోకేను అందజేశారు.

## కోటగుళ్లకు రూ.5వేలతో పూజా సామాగ్రి వితరణ



**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన యంసాని రూపశ్రీ-రాజు దంపతులు సోమవారం స్వామి వారికి రూ.5వేలతో పూజా సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ రూపశ్రీ-రాజు దంపతులకు ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజాసామాగ్రిని అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నర్సింగ్ సూపరిండెంట్లు జయలక్ష్మి, స్వర్ణలత, హెడ్నర్స్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ జన్మదిన వేడుకలు



**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**

గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్కే ఆఫీజ్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేయిం, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మి నరసింహరావు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ముదిరాజ్ నాయకులు బోయిని సాంభయ్య ముదిరాజ్, నాయకులు పబ్బ రవీందర్, అల్లం స్వామి, తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా న్యూ యర్ వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న ఎస్సై సాంభమూర్తి



**గణపురం, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలో నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ఆటపాటల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. రాత్రి 12గంటలకు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి కేక్ కట్చేసి సంబరాలు జరుపుకొని నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలకేంద్రంలో ఎస్సై మచ్చ సాంభమూర్తి యువకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అల్లర్లు లేకుండా న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈవేడుకల్లో ఆవుల కిరణ్, తోట నవీన్, కొండపర్తి ప్రమోద్, దేవేందర్, పేర్ల, అఖిల్, ఆరెల్లి అభి వినోద్, రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అయోధ్య అక్షింతలకు పూజలు



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

అయోధ్యపురి పట్టణంలో శ్రీరామ మందిరం నిర్మాణం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన లక్షింతలను, రామ మంఇదరం ఫోటోలను, తీర్థక్షేత్ర కరపత్రాలను విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు జంగ సమ్మయ్య, బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అక్షింతలు, రామమందిరం ఫోటో తీర్థక్షేత్ర కరపత్రములను పూజచేసి పలువురు భక్తులకు అందజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 15వ తేదీ వరకు ప్రతి ఇంటికి అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22జనవరి2024 రోజున అయోధ్యలో శ్రీ బాల రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ఆరోజున ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకొని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తరువాత తమ ఇంటి ముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈకార్యక్రమంలో రామ భక్తులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జ్ఞాపకార్థం జిలేబి పంపిణీ



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి మజీద్వాడలో సోమవారం సీనీయర్ జర్నలిస్ట్ వేముల శ్రీశైలం గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరుడు, సీనీయర్ పాత్రికేయులు వేముల రాజు జిలేబి పంపిణీ చేశారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని మజీద్ వాడ ప్రజలకు సోదరుని జ్ఞాపకార్థంగా జిలేబిని పంపిణీ చేయడం జరిగిందని వేముల రాజు తెలిపారు. ఈసందర్భంగా మజీద్వాడ ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా నోరు తీపిని చేపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో మజీద్వాడ ప్రజలు,పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు




ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. క్లబ్ ఆవరణంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు స్వీట్స్ బాక్సులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయు హన్మకొండ జిల్లా అద్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు మదన్‌మోహన్, కొండల్‌రావు, బిఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, గాడిపల్లి మదు, కక్కెర్ల అనిల్, కంకణాల సంతోష్, నూటంకి ప్రభాకర్, ఆర్విప్రసాద్, రాజనాల శ్రీనివాస్, సాయిరెడ్డి, గోపి, పొగాకుల అవోక్, రజనికుమార్, అనుముల ప్రభాకర్, రామకృష్ణచారి, రవీందర్, నాగరాజు, బరుపటి సంపత్, మట్ట దుర్గాప్రసాద్, గజ్జి సురేష్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీష్, అంజి, అంజనేయులు, దిలీప్, సంజీవ్ పాల్గొన్నారు.




## చిన్నారిని ఆశీర్వదించిన జంగా రాఘవరెడ్డి



ప్రభాతవార్త– బాలసముద్రం:

పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్‌కు చెందిన కాంగ్రెష్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు శ్వేత కూతురి పుట్టిన రోజు వేడుకలోల డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అద్యక్షులు కట్ల శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రేపల్లె రంగనాథ్, హనుమకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొలిపాక గణేష్, 63వ డివిజన్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై. భాస్కర్, గోవింద్, నాగరాజు, రతన్‌బ్రహ్మం, పుల్ల వీరమని, ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ



పరకాల, జనవరి 1, ప్రభాతవార్త

పద్మశాలి సంఘం తరుపున రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పరకాల పోపా అధ్యక్షుడు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు బూసాని దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వర పద్మశాలీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ భావితరాలకు స్ఫూర్తి దాయకరంగా ఉండాలని, ముఖ్యంగా యువత అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో భక్తమార్కండేయ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల అశోక్, దుంపేటి నాగరాజు, రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, క్యాతం సమ్మయ్య, దార్న కుమారస్వామి, పరమేష్, రమేష్, రఘు, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షునిగా తాళ్లపెల్లి రాజుగౌడ్



పరకాల, జనవరి 1, ప్రభాతవార్త

జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల పట్టణ అధ్యక్షునిగా తాళ్లపల్లి రాజుగౌడ్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్యగౌడ్ తెలిపారు. రాజుగౌడ్ గత పది సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘంలో బీసీ ఉద్యమంలో బీసీ సమస్యల పరిష్కారంలో క్రియాశీలంగా పనిచేసినందున అతని సేవలను గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నట్లు తన ఉత్తర్వులో పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘంను పరకాల పట్టణంలో బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సాంబయ్యగౌడ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి రవి, బొచ్చు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలానికి సంబందించిన అభివృద్ధి సమస్యలపై ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, సాదు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు నాని, యూత్ నాయకులు లక్క విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయినికి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జీవోస్



ప్రభాతవార్త– సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో అఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఉద్యోగులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నాయకులు, శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, రామునాయక్, లక్ష్మి, ప్రసాద్, సలీం, సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృధ్వి, ప్రణీత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవిస్ కార్నర్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త–సుబేదారి:

హనుమకొండలోని కేయూ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన దేవీస్ కార్నర్ రెస్టారెంట్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి తౌటమ్ రవీందర్, వరంగల్ పశ్చిమ ఓబీసీ డిపార్టుమెంట్ వైస్ చైర్మన్ నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నెట్‌బాల్ అసోసియేషన్



ప్రభాతవార్త– సుబేదారి:

హనుమకొండ జిల్లా గ్రంధాలయంలో నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్‌కుమార్, సెక్రటరి లిల్లీ ఫ్లోరేన్స్, ఉమ్మడి వరంగల్ జిల్ల ఖోఖో సెక్రటరీ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పంబా అరట్టు విశేష పూజలందుకున్న శ్రీ ధర్మ శాస్త్ర

### శరణఘోషతో మారు మ్రోగిన నదీ తీర ప్రాంతం

### మహాఅన్న దాన కార్యక్రమం

**ఏటూర్‌నాగారం, జనవరి 01, ప్రభాతవార్త :**

శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పవిత్ర గోదావరి నదీ తీరమైన ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలోని గోదావరి నదిలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామికి పంబా అరట్టును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు, మాలాధారణ స్వాములు, అయ్యప్ప స్వామికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, పెరుగు, పంచామృతం, తేనెలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కుంకుమ, గంధం, విబూది, పసుపులతో మణికంఠుడికి శరణ ఘోష నడము ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప దేవస్థానం ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ



చైర్మన్ బొల్సాని గౌరి శంకర్, ప్రధాన కార్యదర్శి బోడా సత్యం, కోశాధికారి పర్వతాల లాలయ్య, కమిటీ సభ్యులు వంగరి గోపి గురు స్వామి, సమ్మయ్య గురు స్వామి, చింతా సాంబయ్య గురు స్వామి మరియు దొడ్డ కృష్ణ గురుస్వామి, బొల్లె ఆదినారాయణ, బోడ శంకర్ గురు



స్వామి, గాదె వెంకన్న గురు స్వామి, ఎస్టీవో రాజు గురు స్వామి, కూచన నర్సింహారావు గురు స్వామి, అటిక సతీష్, బచ్చు సత్యనారాయణ, వసంత రమేష్, భిక్షపతి స్వామి, కట్కూరి కిరణ్ స్వామి,మండలంలోని అయ్యప్ప మాలాదారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# బైరి నరేష్‌ను అడ్డుకున్న అయ్యప్ప స్వాములు

### అయ్యప్ప భక్తున్ని ఢీ కొట్టిన బైరి నరేష్ వాహనం

**ఏటూర్‌నాగారం,జనవరి 1, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బీఆర్. పంక్షన్ హాలు నందు సోమవారం మూఢ నమ్మకాల నిర్మూలణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిఒచారు. ఈ సమావేశాలకు వివాదాలకు కేంద్ర బింధువు అయిన నాస్తిక సంఘం రాష్ట్ర నాయకులు బైరి నరేష్ హాజరు కాగా, విషయం తెలిసిన అయ్యప్ప మాలాదారణ స్వాములు, భక్తులు అక్కడికి చేరుకొని హిందూ దేవతలను కించ పరిచే విధంగా మాట్లాడుతూ గతంలో అయ్యప్పపై పలు అనుచిత వ్యాఖ్యలు చేసిన నీవు ఇక్కడ ఎలాంటి సమావేశం నిర్వ హించ వద్దని వాదించగా, నరేష్ దురుసుగా ప్రవర్తిస్తూ బయటకు వచ్చి బులోరవాహనం నడుపుతూ అక్కడున్నటువంటి అయ్యప్ప స్వాములపైకి వాహనాన్ని అతి వేగంగా దూసుకు వస్తూ అక్కడున్న అయ్యప్ప మాలా ధారణ స్వామి అయిన పోగు నర్సింహారావు స్వామిని ఢీ కొట్టగా కాలు విరగడం జరిగింది. అక్కడున్న అయ్యప్ప స్వాములు వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజిఎంకు తరలించారు.



అతి వేగంగా నడుపుకుంటూ బైరి నరేష్ వాహనం జీడి వాగు సమీపంలోని కొమరం భీం నగరం వద్ద మైలురాయిని బలంగా ఢీ కొట్టి వాహనం చెట్టు పొదలోకి దూసుకెళ్లింది. ఆ వాహనం నుండి నరేష్ తప్పిం చుకొని పారిపోయినట్లు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఇంతటి ఘర్షణకు దారి తీసిన సమావేశం ఏర్పాటు చేసిన రొయ్యూరు గ్రామానికి చెందని కొండగొర్ల రాజేష్‌ను



పోలీసులు అదుపులోకి తీసుకొని విచారి స్తున్నారు. ప్రమా దం జరిగిన వాహనాన్ని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తె లిపారు. బైరి నరేష్‌ను, అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు ఈ సందర్భంగా నిరసన తెలిపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయ్యప్ప మాలదారణ స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం ఎత్తు బంగారాన్ని (బెల్లం) మొక్కు చెల్లించు కున్నారు.అంతకుముందు ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అంకం మమత సతీష్,మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్,ఎంపిటిసి గంగన్న,మాజీ ఎంపిటిసి భీమ సత్తయ్య,కో ఆప్షన్ సభ్యులు ముత్యాల



స్వామి,బిఆర్ఎస్ నాయకులు సూర్య ప్రకాష్, తిరుపతి, మల్లారెడ్డి,మహేష్, రాజకు మార్, జలేంధర్, అశోక్,శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సేవకు తగ్గ ప్రతిఫలం..

### -కఠిన సేవా పథకానికి కాటారం సిఐ రంజిత్ రావు ఎంపిక





**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కఠిన సేవా పథకానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా కఠిన సేవా పథకానికి ఎంపికైన వారిలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఉన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అంకితభావంతో మారుమూల అటవీ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రభుత్వం, ఉన్నతాధికారులు గుర్తించి కఠిన సేవా పథకానికి ఎంపిక చేశారు. ఈమేరకు హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా సిఐ రంజిత్ రావును పలువురు ప్రశంసిస్తున్నారు.

## మల్యాలలో నూతన సంవత్సర వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**



నూతన సంవత్సరం వేడుకలను మల్యాలలో ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు విషెస్ తెలుపుతూ యువకులు ఆనందోత్సవాల మధ్య వేడుకలను నిర్వహించారు. డిసెంబర్ 31 వీడ్కోలు చెబుతూ అర్ధరాత్రి కేకులు కత్తిరించడమే కాకుండా టపాసులు పేల్చి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. సోమవారం మల్యాలలోని గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగాండ్ల సుమన్ గౌడ్, నాయకులు కాలికంటి రాజశేఖర్ ల ఆధ్వర్యంలో గీత కార్మిక సంఘ నాయకులు, యువకులు కలిసి స్థానిక ఎల్లమ్మ గుడివద్ద కేక్ కత్తిరించి న్యూ ఇయర్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం పరుశురాములు, శ్రీనివాస్ గౌడ్, ముస్కెం నరేష్ గౌడ్, లల్లారే మహేష్ గౌడ్, పొన్నం సాయికిరణ్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌వి అల్ఫోర్స్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్‌వి అల్ఫోర్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులో కలిసి ఉపాధ్యాయులు న్యూ ఇయర్ 2024 కేక్‌ని కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు వెల్కమ్ టు 2024 అంటూ కేరింతలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయోధ్య పూజిత అక్షింతల అందజేత



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**
ముల్కనూర్‌లో అయోధ్య శ్రీరామ జన్మభుమి పూజిత అక్షింతల వితరణ జరిగింది. సోమవారం శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యుడు మంద శ్రీనివాస్ చేతుల మీదుగా పూజిత అక్షతలు వితరణ చేసింనంతరం వారు మాట్లాడుతూ..అయోధ్య రామ మందిరంలో ఈనెల 22న బాల రాముడు విగ్రహా ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని పూజిత అక్షింతలను దేశంలోని ప్రతి గ్రామానికి ప్రతి హిందూ కటుంబారనికి అక్షింతలు పంపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి మండల సంయోజక అంచూరి వెంకటరాజం సహ్ సంయోజక శ్రీనివాస్ దొంగల కొమురయ్య మండల మహిళా అధ్యక్షురాలు కవిత మీసం మహేష్ గుండేటి శ్రీధర్ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో ప్రయా మిల్క్ పార్లర్ ప్రారంభం



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**
ముల్కనూరులో ప్రయా మిల్క్ పార్లర్ జీఎం జనగాం రాజేంద్ర రావు ప్రారంభించారు. సోమవారం ముల్కనూర్ బస్టాండ్ ప్రాంతంలో ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. దూద్‌పేడ్, గోల్డ్‌పాలు, పెరుగు స్వచ్ఛమైన నాణ్యమైనవి లభిస్తాయని రాష్ట్రంలో ప్రయా మిల్కు ప్రజాధరణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీ అప్పటి పద్మ, బిక్షపతి, బొల్లంపల్లి రమేష్, ల్యాబ్ వెంకన్న, ముత్యం కన్స్ట్రక్షన్ అధినేత అశోక్, కాసగోటి బాలకృష్ణ, దొంతర వేణి, శ్రీనాథ్, ప్రియామిల్క్ సిబ్బంది సాతూరి ప్రవీణ్, గొర్రె విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరాముల వారి శోభాయాత్ర



**ఎల్కతుర్తి ప్రభాతవార్త:**
ఘనంగా శ్రీరాముల వారి శోభాయాత్ర మండలంలోని చింతలపల్లి గ్రామంలో, గ్రామస్తులందరు భజన కోలాట బజనలతో, స్వామివారి రథయాత్ర సాగింది. అయోధ్యలో రాములవారి గుడి ప్రారంభమవుతున్న నేపథ్యంలో, అక్కడి నుండి అక్షింతలు వచ్చిన సందర్భంగా, ఈ శోభాయాత్ర నిర్వహంచారు. అందులో శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయస్వామి, వేషధారణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుడితాడి, అనిత రాజు, ఎంపీటీ బొంకూరి, రజిత రవీందర్, ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ హింగె నర్సింగరావు, మారుతి భజన మండలి సభ్యులు, కుడితాడి చిరంజీవి, సుకినే సుధాకర్ రావు, హింగా దేవారావు, కుడితాడి రవీందర్రావు, సుంకనపల్లి రవీందర్, ఎనకమూరి సారంగం, కోలాట బృందాలు, భజన బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త:**
మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, హుస్నాబాద్ మండలం అధ్యక్షుడు బంక చందు, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, కడారి అశోక్, కడారి సురేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ మండల యువత అధ్యక్షుడిగా పెద్దమ్మ శ్రీనివాస్



**హసన్‌పర్తి ప్రభాతవార్త:**
తెలంగాణ ముదిరాజ్ మహాసభ హసన్ పర్తి మండల యువత అధ్యక్షుడిగా పెద్దమ్మ శ్రీనివాస్ నియమించినట్లు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం హనుమకొండలోని పల్లబోయిన అశోక్ నివాసంలో పెద్దమ్మ శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లబోయిన అశోక్ మాట్లాడుతూ.. ముదిరాజుల అభ్యున్నతికి, సంక్షేమానికి, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో పురోగభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల యువత అధ్యక్షుడు పెద్దమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, అర్బన్ అధ్యక్షుడు భయ్యా స్వామి, అర్బన్ ప్రధాన్ కార్యదర్శి, పులి రజనీకాంత్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పిట్టల కుమారస్వామి, హనుమకొండ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దమ్మ నరిసంహులు, హసన్ పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృధ్విరాజ్, మాజీ అధ్యక్షులు పెద్దమ్మ బిక్షపతి, శీలం సారయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## 48రోజుల పాటు దిగ్విజయంగా జరిగిన మహా అన్నదాన కార్యక్రమం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపర శబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ యేడు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు మండలపూజ మహోత్సవాలతో పాటు నవంబర్ 16వ తేది నుండి జనవరి 1వ తేది వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిత్యం కన్నుల పండుగగా జరిగాయి. ఆల యంలో నిత్యం గణపతి హోమం, అష్ట దశాభిషేకాలతో పాటు 400–500 వరకు నిత్యం దీక్షలు స్వీకరించిన అయ్యప్ప స్వాములకు మహాఅన్నదాన కార్యక్రమాలు 48రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వ ర్యంలో మండలపూజ మహోత్సవాలు వైభవంగా జరిగాయి.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రైతులు సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించాలి

**- ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి**



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
రైతులు సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించి నేలను, మానవుని ఆరోగ్యాన్ని ఏకకాలంలో కాపాడుకోవాలని జిఎన్ఎస్ ప్రెసిడెంట్ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం దివంగత పరిపాటి జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పై రైతులకు రైతు ఉత్పత్తిదారుల సభ్యులకు వ్యవసాయ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎన్ఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో రైతులు పంటలను కాపాడుకోవాలని అధిక దిగుబడులు తీయడానికి మోతాదుకు మించి క్రిమిసంహారక రసాయన కలుపు నివారణ రసాయనాలను, ఎరువులను వేయడం జరుగుతుందని, దాని వలన నేల యొక్క సారం తగ్గడమే కాకుండా మానవుని యొక్క ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. నేల ఆరోగ్యం, గాలి ఆరోగ్యం, నీటి ఆరోగ్యం, మానవుని ఆరోగ్యం కాపాడడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. సుస్థిర వ్యవసాయం రానున్న కాలంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, దాని వలన రైతులు ముందుగానే ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రామ్ రెడ్డి, పి. విజయ్ గోపాల్ రెడ్డి, దుర్గా ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు, యువకులు రోజు వ్యాయామం చేసి వాకింగ్ చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పోల్సాని సమ్మారావు, బచ్చు భాస్కర్, వీరు తిరుపతి, కనకం తిరుపతి, నక్క సత్యం, పున్నం శ్రీనివాస్, ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

# 2024కు గ్రాండ్ వెల్‌కం!

**-ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**
**-అర్ధరాత్రి వరకు ఇక్కడ చూసిన న్యూఇయర్ వేడుకలు**
**-సంబరాలతో నూతన సంవత్సరానికి స్వాగతం**

*పరకాల, జనవరి 1, ప్రభాతవార్త*

కొత్త సంవత్సరం వచ్చింది. కోటి ఆశలను వెంట తీసుకొచ్చింది. గత సంవత్సరపు మధురస్మృతులతో కొత్త సంవత్సరానికి సాదారంగా స్వాగతం పలికిన వారు కొందరైతే... గతించిన సంవత్సరం మిగిల్చిన చేదు అనుభవాలను దిగమింగుకొని ఆశావాహ దృక్పథంతో నూతన సంవత్సరంలో అడుగుపెట్టిన వారు మరి కొందరు. తమ కెరీర్‌లో ఉన్నత స్థానాలకు చేరాలనుకునే యువత గతంలో కనిపించేది కానీ, ఇప్పటి యువత తాము మాత్రమే కాదు సమాజము మారాలని కోరుకుంటోంది. పరకాల పట్టణ



ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేరింతలు కొట్టారు. యువతీ, యువకులు రోడ్లపైకి వచ్చి పరస్పరం శుభా కాంక్షలు చెప్పుకున్నారు. సాయంత్రం పది గంటల నుంచే పట్టణంలో ఉత్సాహం కని పించింది. కొత్త సంవత్సరం ఆఫర్లతో మార్కెట్లు షాపులు కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశాయి. చాలా చోట్ల రోడ్లపైనే కేకులు కట్ చేసి ఉత్సాహంగా స్వాగతం పలికారు.

**2024కు స్వాగతం....**

కొత్త సంవత్సరానికి ఆందోత్సవాలతో స్వాగతం చెప్పారు. పట్టణంలో జరిగిన కార్యక్రమాలు అధిక శాతం యువతను లక్ష్యంగా చేసుకొని నిర్వహించినవే. ఫ్యామిలితో కలిసి ఆహ్లాద భరితమైన వాతా వరణంలో ఈ సంవత్సరానికి స్వాగతం చెప్పాలనుకున్న వారు ఎక్కువగా ఇళ్లకే పరిమిత మయ్యారు. యువత డీజే కార్యక్రమాల్లో యువత కాస్త సందడి చేశారు.

**మద్యానికి భారీ డిమాండ్....**

పట్టణంలో 31వ తేది రాత్రి మద్యానికి భారీ డిమాండది ఏర్పడింది. గత రెండు రోజుల నుంచి మద్యం అమ్మకాలు సాదారణ రోజుల్లో కంటే రెట్టింపు అయ్యాయి. న్యూఇయర్ వేడుకల సందర్భంగా వందల కేసులు అమ్మకాలు జరిగినట్లు సమాచారం. పిల్లలు, పెద్దలు తమ స్నేహితులు, బంధువులతో కొత్త సంవత్సరానికి స్వాగత ఏర్పాట్లు చేసుకున్నాయి. ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ఏరులై పారింది. నూతన సంవత్సర వేడుకలు ప్రారంభానికి ముందు చాలా చోట్ల రోడ్లు రద్దీగా కనిపించాయి. బార్‌లు, రెస్టారెంట్లు, హోటళ్లు సందడిగా కనిపించాయి.

# కదిలే స్పీడ్ బ్రేకర్లు



**- రోడ్డుపై గుంపులుగా సంచరిస్తున్న పశువులు**
**- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**
**- రాత్రి సమయంలో ప్రమాదాలు**
**- పట్టించుకోని అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పట్టణ రహదారులపై పశువులు గుంపులుగా సంచరిస్తున్నాయి. దాంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై పవువులను గమనించకపోవడంతో దగ్గరకు వచ్చిన తరువాత ఒక్కసారిగా బ్రేక్ వేయవలసి వస్తోందని, దాంతో కాందపడి పోతున్నామని వాహన దారులు అంటున్నారు. రాత్రి సమయంలో రోడ్లపై పశువుల గుంపులు మరింత ఎక్కువగా ఉండడంతో పెద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తెలియ జేస్తున్నారు. రోడ్లపై పశువులు తిరగకుండా చర్యలు తీసుకునే అధికారం మున్సిపాలిటికి ఉంది. మున్సిపాలిటీ పరిధిలో అందుపులోకి తీసుకున్న పశువులను బందరు దొడ్డిలో ఉంచాలి. మున్సిపల్ పరిధిలో బందరు దొడ్డి లేకపోవడంతో పశువులు రోడ్లపై తిరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పశువులు కారణంగా ప్రమాదాలు జరుగుతు న్నాయని అనేక సార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. బస్టాండ్ సెంటర్, హుజురాబాద్ రోడ్డు, వెల్లంపల్లి, రోడ్లపైనే పశువులు నిద్రిస్తున్నాయి. రోడ్లపై పశువులు లేకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పశువులు రోడ్లపై తిరుగుతూ చెత్తాచెదారం తిని అనారోగ్యానికి గురి అవుతున్నాయనే వాదనలు ఉన్నాయి. గతంలో ఆవుపేడతో ఇంటిని అలికేవారు. ప్రస్తుతం ఆవు పేడ అంటే ప్రజలు భయపడుతున్నారు. అవులు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు తినడం వలన పేడ భరించలేని చెడు వాసన వస్తోంది. రాత్రి సమయంలో ఆయా షాపుల వద్దకు పశువులు చేరి పేడ వేస్తున్నాయి. ఉదయం ఆ పేడను శుభ్రం చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్లపై తిష్ట వేస్తున్న పశువుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**-కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**
**-నూతన సంవత్సర వేడుకలను నిర్వహించిన పోలీసు అధికారులు**

*కాటారం, జనవరి 1, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని డీఎస్పి కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధి కారులు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా కాటారం డీఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం, మహదేవ పూర్ సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్‌లు కేక్ కట్ చేసి తీపి పంచుకున్నారు. పోలీసు అధి కారులకు, సిబ్బంది అందరికీ ఈసందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపు కున్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐలు పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్, ప్రశాంత్, మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి, మహదేవపూర్, కాళేశ్వరం ఎస్సైలు రాజ్‌కుమార్, లక్ష్మణ్ రావు, కాటారం పి ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్

*ప్రభాతవార్త, వరంగల్ :*

తెలంగాణ పంచాయత్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం వరంగల్ శాఖ క్యాలెండర్‌ను వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఆవిష్కరించారు. సోమవారం వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ ఆఫీస్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించా లని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, పంచాయత్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు యుగేం దర్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు ఉదయ్‌భాస్కర్, స్టేట్ కౌన్సిలర్ బాసాని రాజ్‌కుమార్, అభిధలి, ఓం ప్రకాశ్, ఎలిషమ్మ, కోశాధికారి అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జనవరి 1, ప్రభాతవార్త*



పరకాల నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం జనవరి 2024 కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమకారం, నియోజకవర్గ ప్రజల అండదండలు, ఆదరణలతో గెలుపొందాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఆరు గ్యారంటీలు లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉండి కార్యకర్తలను తన ప్రాణ సమానంగా చూసుకుంటున్నానని వారి దీవెనల కృషి వల్లే నేను ఇంతటి వాడినయ్యానన్నారు. అనంతరం తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, డిసిసి చేనేత సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి బిక్షపతి, పరకాల ఎంపిపి తక్కల్లపెల్లి, స్వర్ణలత, రాయపర్తి ఎంపిటిసి వర్కం మల్లారెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, వెల్లంపల్లి మాజీ ఎంపిటిసి కొత్తపల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకు రవికుమార్, గూడెల్లి సదన్‌కుమార్, మంద నాగరాజు, సుదమల్ల కిషోర్, మేరుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చండియాగం చేసిన ఎంపి కవిత దంపతులు

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త*



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవితతో పాటు ఆమె భర్త భద్రునాయక్ దంపతులు నూతన సంవత్సరం, తన పుట్టిన రోజు సందర్భంగా సోమవారం తన క్యాంపు కార్యాలయంలో చండియాగం నిర్వ హించారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు, సకల జనుల సంక్షేమం కోసం యాగాన్ని నిర్వహించినట్లు ఎంపి తెలిపారు. ఈ చండి యాగానికి జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, బారాస జిల్లా నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కెఎస్ఎన్ రెడ్డి, సుధాఅర్జున్‌రెడ్డి, ముత్యం వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీస్‌లు

*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దంపతులకు జిల్లా పోలీస్ యంత్రాంగం పుష్పగుచ్ఛం అందజేసి సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, టౌన్ సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 'మల్లన్నను 'దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

**ఐనవోలు,జనవరి01,ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయాన్ని నూతన సంవత్సరం సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందరి్శంచి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆలయానికి వస్తున్న సమాచారం అందుకున్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయనకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను ఆలయ పూజా




రులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు అందించి వేదపండితులు ఆశీర్వదించారు. కార్య క్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, జడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు, స్తానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, ఎంపీటీసీ కద్దూరి రాజు, బిఆర్ఎస్ మండల నాయకులు మునిగాల సమ్మయ్య, బుర్ర రాజశేఖర్ గౌడ్, పల్లకొండ సురేష్, వడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, పెండ్లి తిరుపతి, గండి రమేష్‌గౌడ్, బిర్రు కుమార స్వామి, వార్డు సభ్యులు మొలుగూరి మహేం దర్, చింత అశోక్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద రాజ స్వామి దేవాలయంలో మహా పడిపూజ

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్**

ఓరుగల్లు చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి నీలాదేవీ సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ మహా అన్నదాన కార్యక్రమం శ్రీ గోవింద రాజ స్వామి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ వరయోగుల కృష్ణమూర్తి స్వామి, వరయోగుల వేణు మాధవ్ స్వామి, వరయోగుల క్రాంతి కుమార్ స్వామి జగన్నాధం, కిరణ్ స్వామి, వేణ/స్వామి, వరయోగుల హరీష్ స్వామి నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు మీసాల ప్రకాశ్, గోపాల నవీన్ రాజ్ హాజరయ్యారు. స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేస్వామి దేవాలయ అభివృద్ధి దాత మరిపెల్లి సంజీవరావు స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్,



సునీల్ కుమార్ తోపాటు అడ్వకేట్ చికిలం ఉపేందర్ జారతి రమేష్‌బాబు, భారతి శ్రీనివాస్, రాపాక ఉపేందర్, బండాశ్రీనివాస్, కుర్మాచలం గోవిందస్వామి వరయోగుల వేణుమాధవ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు, దాతలకు ప్రధాన అర్చకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

**సిపికి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్, డిసిపి, ఏసిపి**

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్**



ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీసు కమిషనరేట్ కార్యాలయానికి చేరున్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఈస్ట్‌జోన్ డిసిపి అబ్దుల్ బారి, వరంగల్ ఏసిపి బోనాల కిషన్ పోలీసు కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు, మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో డిసిపిలు రవీందర్, సీతారాం, అదనపు డిసిపిలు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్‌తో పాటు ఏసిపిలు, ఆర్‌ఐలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్‌ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంపునకు ప్రణాళికలు

**మొదటి పేజి తరువాయి :**

గాను 334613 టన్నులు చేసి 69 శాతం నమోదు చేయటం జరిగింద న్నారు. గడచిన 9 మాసాల్లో కేటికే 1లో 242000 టన్నులకు గాను 175975, కేటికే 5లో 301000కు 158632, కేటికే 6లో 181000కు 92855, కేటికే 8లో 362000కు 127186, కేటికే ఓసీపీ 02లో 1040000కు 943009, కేటికే ఓసీపీ 03లో 1410000కు 776351 టన్నుల ఉత్పత్తి చేశారన్నారు. రానున్న మూడు మాసాల్లో ఉత్పత్తి పెంచటం కోసం చర్యలు చేపట్టడం జరిగిందని, అండర్ గ్రౌండ్ గనులలో బాటం యాష్‌ను నింపటం కోసం కార్పోరేట్ నుండి టెండర్‌లను పిలిచామని, ఓసీపీలలో మరింత ఉత్పత్తిని పెంచటం కోసం ప్రణాళికలు సిద్దం చేశామన్నారు. ప్రతి ఏటా 35 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం వలన భూపాలపల్లి ఏరియాలో నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. విధులకు హాజరయ్యే కార్మికుల తమ పని సమయంలో పూర్తిగా విధులు నిర్వహించాలని కోరారు. రక్షణ విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటికే 47 మంది



కార్మికులు డిస్మిస్ కాగా మరో 55 మంది విధులకు రెగ్యూలర్‌గా హాజరు కానందున డిస్మిస్‌కు సిద్దంగా ఉన్నారన్నారు. పలుమార్లు వారి కుటుంబాలను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని, యధావిధిగా గైర్హాజర్ అవుతున్నారని అన్నారు. సింగరేణిలో ఉద్యోగంను కాపాడుకోవటంతో పాటు కుటుంబ సభ్యుల కోసమైన విధులకు హాజరు కావాలని సూచించారు. కారుణ్య నియామకాల విషయంలో వెంటవెంటనే ఇచ్చే విధంగా, పదవి విరమణ చేసిన ఉద్యోగులు టర్మినల్ బెనిఫిట్స్‌ను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం జోతి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపీఎం బోడ శ్యాంప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ములుగు, జనవరి 1, ప్రభాతవార్త :**




నూతన సంవత్సరం పురస్కరించుకొని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఇంటా శ్రీరామ నామము

## శ్రీరామ పూజిత అక్షితల వితరణ

## పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్**



వరంగల్ నగరంలోని శ్రీరామ మందిర్ తీర్ధ క్షేత్ర ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో నగర పుర వీధులలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి దంపతులు పాల్గొని అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ్‌ల పూజిత అక్షితల వితరణ కార్యక్రమం జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి గ్రామం నుంచి పట్టణం వరకు ప్రతి ఇంటికి అందించాల్సి ఉంటుందని వేల సంవత్సరాల భారతీయుల ఆకాంక్ష నెరవేబోతున్న శుభ తరుణంలో 22 జనవరి 2024న అయోధ్యలో వైభవోపేతంగా జరిగే శ్రీరామ్‌లలా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ప్రజలందరికి శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ శోభయాత్ర ట్రస్ట్ సభ్యులతో పాటు రిటైరునడ ఆర్ఎంఓ బందెల మోహన్‌రావు, శ్రీరామాంజనేయ భక్త బృందం, దేశాయిపేట్ వర్తక సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ముఖ్య మంత్రి కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అటవీ, పర్యా వరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.



# జనగామ వార్త



## మంత్రి కొండా సురేఖకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి

*జనగామ టౌన్, జనవరి1 ప్రభాతవార్త :*



మంత్రి కొండా సురేఖను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినట్లు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ, అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినట్లు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

## భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జనవరి1 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ భవన్ నందు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని జనగామ జిల్లా లింగాల ఘణపురం మండల జడ్పీటీసీ, పార్టీ రాష్ట్ర నాయకులు గుడి వంశీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఝాన్సీరెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్‌నాయకులు

*దేవరుప్పుల,జనవరి1 ప్రభాతవార్త :*

తొర్రూరు పట్టణకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్ తన పుట్టినరోజు సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండలపార్టీ నాయకులు మాసంపల్లి మహేందర్‌రెడ్డి, రెడ్డిరాజుల రమేష్, కొల్కొండ యూత్‌నాయకుడు దేవరా అనిల్, రుద్రోజు చారి, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, కొంగరి ఉమేష్, నాగరాజు, చింత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## కంచనపల్లికి చేరిన రామజన్మ పూజిత అక్షింతలు

*రఘునాథపల్లి, జనవరి1 ప్రభాతవార్త :*



అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతలు మండలంలోని కంచనపల్లి గ్రామానికి సోమవారం చేరుకున్నాయి. అయోధ్యలో 518మంది స్వాముల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను విశ్వహిందూ పరిషత్ వారి చేతుల మీదుగా గ్రామంలోని శివాలయం అర్చకులు రాకేష్ అందుకున్నారు. ఈసందర్భంగా భక్తులతో కలిసి గ్రామంలో ఊరేగింపు చేసి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తోజు రాకేష్ శర్మ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్వినికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ

*దేవరుప్పుల,జనవరి1 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్ నూతన సంవత్సరం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా తొర్రూరులోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి మండలంలోని శాంతిభద్రతల గురించి వివరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## పాలమూరు నుంచి పాలకుర్తికి విద్యార్థుల సాహితీ యాత్ర

*పాలకుర్తి, జనవరి1 ప్రభాతవార్త :*



పాలకుర్తి తెలుగు సాహిత్య చరిత్రలో పాల్కురికి సోమన్న, బమ్మెర పోతనల ముద్ర భద్రమైనదని ప్రముఖ సాహితీవేత్త, పాఠ్యపుస్తక రచయిత పల్లెర్ల రామమోహన్‌రావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వేముల పాఠశాల విద్యార్థులు సోమవారం పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలకు సాహితీ యాత్రగా సందర్శించారు. మహాకవుల గురించి పాఠ్యపుస్తకాలలో చదవడమే కాక వారి స్వస్థలాల సందర్శన సరికొత్త ప్రేరణ కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు. రామమోహనరావు ఈసందర్భంగా కవుల జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కవుల పద్యాలను వారిచే సామూహిక గానం చేయించారు. సాహితీ యాత్రలో సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, శంకరమంచి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు బి.రాజేశ్వర్, ఉపాధ్యాయులు గోపాల్, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, బాలరాజు, నాగరత్నం, జయమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*పాలకుర్తి, జనవరి1 ప్రభాతవార్త :*

మండలంలోని మంచుప్పుల గ్రామానికిచెందిన మచ్చ శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం గ్రామానికి చెందిన పలువురు యువకులు గ్రామస్థుల సహకారంతో శేఖర్ కుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన యువకులు గ్రామస్తుల సహకారంతో మృతుడు కుటుంబానికి రూ.25వేలు ఆర్థికసాయంగా అందచేశారు. కార్యక్రమంలో రాజు, ఉమేష్, శ్రీకాంత్, భాస్కర్, సురేష్, సోమన్న, యాదగిరి, మహేష్, కుమార్, విశాల్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

*రఘునాథపల్లి, జనవరి1 ప్రభాతవార్త :*



మండలంలోని నిడిగొండ సెంట్‌పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్‌లో ఈనెల 4వ తేదీ నుంచి జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మండలకేంద్రంలో సోమవారం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఆసక్తిగల వారు ఉదయం 10గంటలకు నిర్వహించే కబడ్డీ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనే బాలబాలికలు క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే బాలబాలికలు 2004, ఫిబ్రవరి 5వ తేదీ తరువాత జన్మించిన వారు పాల్గొనాలని సూచించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారు ఈనెల 11నుంచి 14వరకు గజ్వేల్‌లోని సిద్దిపేటలో జరిగే 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొంటారని తెలియచేశారు.

## జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- పలు ఆలయాల్లోభక్తుల సందడి**

*జనగామ టౌన్, జనవరి1 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణంలోని వార్డులలో నూతనసంవత్సరం సందర్భంగా కేక్‌లు కట్‌చేసి ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియచేసుకున్నారు. ఆయా మండలాలు గ్రామాల్లోని దేవాలయాలు భక్తుల సందడితో నెలకొన్నాయి. ఈసందర్భంగా ప్రజలు దేవాలయాలలో ప్రత్యేకపూజలు, అర్చనలు చేసి ఆశీర్వచనలు పొందారు. పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈసందర్భంగా ఆలయానికి వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తులు ప్రత్యేకంగా అభిషేకాలు చేయగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను తీర్థప్రసాదాలను అందచేశారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి1 ప్రభాతవార్త :*

కేయూలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారులను సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్ పురుషుల జట్టును ఎంపికచేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు తెలిపారు. వీరు వి.టి. యూనివర్శిటీ బెలగావి కర్ణాటకలో జరుగు క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.



# రాజరాజేశ్వరదేవాలయాన్ని సందర్శించిన దొంతి

నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం సందర్శించి దేవతలను దర్శనం చేసుకున్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలు సు:ఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరినట్లు ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు. అనంతరం ఆలయ దర్మకర్త తాటిపెల్లి రవీందర్‌గుప్తా, ఎమ్మెల్యే మాధవరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ మండల, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన గిరబోయిన భారత సారయ్య దంపతుల కుమారుడు రాజు రుచిత వివాహ విందుకు హాజరై ఆ దంపతులను ఎమ్మెల్యే దొంతి ఆశీర్వదించారు.



### రుద్రగూడెంలో..

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎలుకపల్లి మధు, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆ బాధితున్ని ఎమ్మెల్యే దొంతి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన లకిడె శంకర్‌రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే దొంతి పరామర్శించడంతో పాటు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరివెంట నియోజకవర్గ, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో భాగస్వాములుకండి

**- మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్**



నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

ప్రజాపాలనలో భాగస్వాములై అభయహసాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని 22వ డివిజన్లో ఇంటింటికి వెళ్లి అభయహస్తం దరఖాస్తులను పూరిస్తూ సలహాలు, సూచనలు ఇస్తూ ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం ప్రత్యేక దరఖాస్తు అవసరం లేదని మీకు ఇచ్చే దరఖాస్తులో మొదటి పేజి రేషన్ కార్డుకే వర్తిస్తుందని అంతేకాకుండా ఆధార్ కార్డులు ఆంధ్రప్రదేష్ అని తెలంగాణ మార్చాలని అపోహలకు వెళ్లోద్దని మార్పు అవసరమే అయినా అభయహస్తం దరఖాస్తులను ఎలాంటి మార్పు అక్కరలేదని ఆధార్ కార్డు యధావిధిగా జిరాక్స్ పెట్టాలని ఆధార్ కార్డు అడ్రస్ ప్రకారమే దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ప్రజలు ఆందోళన చెందవద్దని ఆరో తారీఖుతో పాటు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వం సూచించిందని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అందుబాటులో ఉండి దరఖాస్తు ఫారాలను అందజేయడంతో పాటు, అవగాహన లేని ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు పూరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కార్యదర్శి నాంపెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండెం రతన్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు కోయా శ్రీనివాస్, విద్యార్థి సంఘం నాయకులు కటారి ఉత్తమ్‌కుమార్, తొగరు దేవేందర్, ఎండి. వాజిద్, సాంబరాజు, సుమన్, జీజుల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలు శుభిక్షంగా ఉండాలి



నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతున్నట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ది స్వగృహంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాడి పంటలు సమృద్ధిగా పండటంతో పాటు వ్యాపార వాణిజ్య సంస్థలు దిన దినాభి వృద్ధి చెందాలని ప్రతి ఇల్లు సు:ఖ సంతోషాలతో విరజిల్లాలని ఆయన భగవంతున్ని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు పెద్ది నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, వివిధ సంఘాల నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్కమారికాపు సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, జనవరి 1, ప్రభాతవార్త

లక్కమారికాపు సంఘం నూతన గ్రామకమిటి అధ్యక్షుడిగా కొనకటి స్వామిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి గ్రామంలో సోమవారం లక్కమారికాపు సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షునిగా కొనకటి మల్లారెడ్డి, కార్యదర్శిగా ఎర్ర సాంబయ్య, కోశాధికారిగా కొనుకటి రంజిత్,



సహాయ కార్యదర్శిగా అనుముల రాజేందర్‌లను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ దుగ్గొండి మండల కోశాధికారి కొనకటి లింగమూర్తి, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కమారి కాపు సంఘం కోసం నిరంతరం పాటు పడుతామన్నారు. సంఘం అభివృద్ధి బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సర్పంచ్‌లకు సన్మానం



చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త

చర్చి ఆవరణంలో మహిళా సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లిలోని చర్చి వద్ద క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే వేడుకల్లో ముఖ్య అతిథులుగా గుంటూరుపల్లి సర్పంచ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, అక్కల్‌చెడ గ్రామ సర్పంచ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావనిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మేరకు నిర్వాహకులు ఇరువురి మహిళా సర్పంచ్‌లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్, మహిళలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే దొంతిని కలిసిన గుండ్లపహాడ్ గ్రామస్తులు



నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మండలంలోని గుండ్లపహాడ్ గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలువడంతో పాటు శాలువా కప్పి పూలబోకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు గుండ్లపహాడ్ గ్రామ సమగ్రాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే దొంతిని గుండ్లపహాడ్ గ్రామస్తులు కోరారు.

## పంచాయతి సిబ్బందికి బీమా కార్డుల అందజేత



నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని రేలకుంట గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి స్థానిక సర్పంచ్ సిద్దూరి రత్నాకర్‌రావు తన సొంత ఖర్చులతో బీమా చేయించి ఆ బీమా కార్డులను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పనికి ఎంత చేసిన తక్కువే అని వారికి చంద్రునికో నూలుపోగులాగా బీమా కార్డులను అదజేశానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం చేపట్టిన సర్పంచ్‌ను గ్రామస్తులు సిబ్బంది సర్పంచ్ రత్నాకర్‌రావును అభినందించారు.

## కల్వారి బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త



పట్టణంలోని కల్వారి బాప్టిస్టు చర్చిలో సంఘ కాపరి రెవ.పీ.బీ.రూబెన్, అధ్యక్షులు మారెల్లి అశోక్, సెక్రటరి సదిరం దేవేందర్‌ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పరికి ప్రశాంత్, స్త్రీల సమాజం యవ్వనస్తులు చిన్న పిల్లలు ఆయా గ్రామం నుంచి వచ్చినటువంటి సంఘ విశ్వాసులు సంఘ సభ్యులు మాసాని రమేష్, ప్రభాకర్, సమూయేలు, ప్రమోద్, సమాజం పెద్దలు, ఫాస్టర్ అమ్మగారు మరియమ్మ, సుగుణమ్మ, సరోజిని, అమ్మగారు సునీత, శ్రీలత, జ్యోతి, లక్ష్మి, కవిత తదితరులు పాల్గొని యేసు ప్రభు యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభాయాత్ర



టేకుమట్ల, జనవరి 01, ప్రభాతవార్త

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల సంచారన సమితి ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రాఘవరెడ్డిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి భజన మండలి ఆధ్వర్యంలో వాడవాడలా శుభ యాత్రను నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి మట్లాడుతూ అయోధ్యలో రామ మందిర నిర్మిణం పూర్తి ఈ నెల 22న ప్రారంభోత్సవం ఉన్నందున శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల సంచాలన సమితి ఆధ్వర్యంలో పంపించిన శ్రీరామ తలంబ్రాలను గ్రామంలోని ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో అక్షింతలు స్వీకరించి శ్రీరాములవారి కృపకు పాత్రులు అవ్వాలని సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి అన్నారు. గొల్లపల్లి వెంకటేశ్వర్లు, సోమ రమేష్, జీడి మహేందర్, ఇచ్చంతుల రవి, వడ్లకొండ శ్రీవారి, తక్కల్లపల్లి రామారావు బొద్దిరెడ్డి విజయ. లింగపల్లి కిషన్‌రావు లింగంపల్లి లక్ష్మి గోదా సమ్మయ్య( సాయిరాం), గౌరిశెట్టి నరసయ్య, చిలుక రాజయ్య. గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబానికి సన్మానం

భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను ఏఐటియుసి ఆద్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం చేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ఎల్ చంద్రు, బి ఎల్లయ్యలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, మల్లిఖార్జునరావు, పి నారాయణమూర్తి, ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కుమారస్వామి, ఎన్ సత్తి, వి రాజేందర్, కొండపల్లి శ్రీనివాస్, టి రమేష్, టి శ్రీనివాస్, వీరన్న, సాంబయ్య, బి శ్రీనివాస్, జి సాంబయ్య, చింతల రాంచంద్రం, ఎండి హసన్, మల్లేష్, కే తిరుపతి పాల్గోన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవన్న



టేకుమట్ల, జనవరి 01, ప్రభాతవార్త

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు, టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్ సోమవారం పరామర్శించిన, మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన చింతల రాజయ్య, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన గట్టు మధునమ్మ, గుండ మల్లమ్మ, కసాగాని రాజమ్మ, ఉమ్మనవేని బక్కయ్య వీరవేని బాలయ్య, కుటుంబాలను పరామర్శించి మరణాన్నికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటు ంబాలకు మనోధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మోత రాజమౌళి మాదం కోమురయ్య, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసి సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, సట్ల కొమురయ్య, శ్యామ్‌రావు, వెల్లంపల్లి, గ్రామ ఉపసర్పంచ్ రాజిరెడ్డి, పున్నం సాంబయ్య అరకొండ రాజయ్య, మాడుగుల వీరయ్య, కిరణ్ రావు, పొన్నం తిరుపతి, పుల్లాల గాంధీ, పంజాల రవి, అన్నవేని కుమర్, సంపత్ కుమార్, నరేష్, పురుషోత్తం, శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :



శ్రీమంత్‌రెడ్డి ఎడికేషనల్ అండ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు రూ. 3వేలు ఆర్ధిక సహాయం, 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. అదేవిధంగా మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్యాంగ విద్యార్థికి రూ. 3వేలు ఆర్ధిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నిర్వహకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పి. అప్పారావు, బి. సుబ్బారెడ్డి, బివి రమణకుమార్, టి. రామిరెడ్డి, బి. సామ్యేల్, ఎం. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన కోల్ ట్రాన్స్‌పోర్టర్స్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరులోని తన నివాసంలో మణుగూరు ఏరియా కోల్ ట్రాన్స్‌పోర్ట్ అసోషియేషన్ అధ్యక్షులు సూరం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోల్ ట్రాన్స్‌పోర్టర్లు కలిసి బుద్ధుడి విగ్రహం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సత్యనారాయణ, రామారావు, ప్రసాద్, మాదాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1 :



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం ఖమ్మంలో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా రమేష్, గుడిపూడి కోటేశ్వరరావు, కుడితిపూడి కోటేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, దాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుళ్ళూరిని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త.




నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యను ఎంపీపీ ముత్తినేని సుజాత కాంగ్రెస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్ గొల్లగూడెం సర్పంచ్ తాటి సుజాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు సదర్‌లాల్ బొబ్బల నాగేశ్వరరావు నంబూరి వెంకన్న వలబోజు మురళీకృష్ణ ప్రసాద్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అశ్వాపురం,జనవరి01,ప్రభాతవార్త.

నూతన సంవత్సర వేడుకలను సోమవారం మండలంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ నివాసంలో నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్వర్యంలో మణుగూరులోని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాసంలో కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ తాటి పూజిత కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు వేములపల్లి రమేష్ బూరెడ్డి వెంకటరెడ్డి తూము వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డిని కలిసిన జడ్పిటిసి, నాయకులు



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గార్లమండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, మహబూబాబాద్ జిల్లానాయకులు గుండావెంకటరెడ్డి, మాజిసర్పంచులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఖమ్మం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రేస్ ప్రభుత్వం 4గ్యారంటీ పథకాలను ప్రజాపాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలుకు పూనుకుందని ఈసందర్భంగా వారు అన్నారు. మిగితా సంక్షేమపథకాలను దశలవారిగా అమలు చేస్తుందని, కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్నిరంగాల్లో మరింత అభివృద్దిని సాధిస్తుందన్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేక్‌ను కట్‌చేసి స్వీట్లుతినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లూరు మాజీసర్పంచ్ జాటోత్ రమేష్, ఉపసర్పంచ్ మాళోత్ సురేష్, మండల నాయకులు బాణోత్ హతీరాం, బాదావత్ రవి, టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జి గుడిచుట్టు నవీన్‌యాదవ్, ఉపాద్యాయ సంఘం నాయకులు జాటోత్ వీరన్న, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన నాయకులు

*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*



నూతనంగా ఎన్నికైన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను కాంగ్రేస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జీ గుడిచుట్టు నవీన్‌యాదవ్, మండల పరిధి బుద్దారం గ్రామ యూత్ నాయకులు క్కుల మహేష్,లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ది కాంగ్రేస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవచేసే శక్తిని ప్రసాధించాలని కోరుకున్నారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన మండల నాయకులు:

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను సోమవారం ఆయన సొంతనివాసంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండల నాయకులు పల్లానర్సయ్య కుమార్తె వివాహ పత్రికను అందించి ఆహ్వానించారు. నాయకులు పాల్త్యకిషన్, యూత్‌కాంగ్రేస్ నాయకులు యాకూబ్‌పాష, గుగట్టు లెనిన్, పల్లా నర్సయ్య, తదితరులున్నారు.

## గార్ల రైల్వేస్టేషన్‌లోని సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*

గార్ల రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల మంచినీటి వసతితో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతు స్థానిక రైల్వే ప్రయాణికుల కమిటి ఆద్వర్యంలో సోమవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవితను మర్యాద పూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గార్లరైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఇంటర్‌సిటి, శాతవాహన,లను నిలుపుదల చేయాలన్నారు. ఎగువ, దిగువ ప్లాట్‌ఫాంలను పెంచాలని, స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ప్యాసింజర్ రైళ్ళను యదావిధిగా తిరిగి కొనసాగించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని, స్టేషన్‌అభివృద్ధికి నిధులు విడుదల చేయించి ఏర్పాటు చేపట్టుటకు కృషి చేయగలరని వినతి పత్రంలో కోరినట్లు వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైల్వేప్రయాణికుల కమిటి పానుగంటి రాధాకృష్ణ, బూడిగే మురళిగౌడ్, మాళోత్‌బిక్కు, గండు భిక్షపతి, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్, కందునూరి ఈశ్వరలింగం, సీతంపేట మాజీ సర్పంచ్ డాక్టర్ మాళోత్ చందర్, సంగిశెట్టి ప్రభాకర్, సిహెచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని కలిసి ప్రజాప్రతినిధి, నాయకులు



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని ఎంపిటిసిల ఫోరం మండల అద్యక్షులు, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, కాంగ్రేస్ మండల కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, లు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు భవిష్యల్ మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి ప్రజలకు మరింత సేవలందించుటకు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుడంలో కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకిచ్చిన 6గ్యారంటీలలో 4గ్యారంటీ పథకాల అమలుకు పూనుకున్నారని, మిగితా గ్యారంటీ పథకాలను దశలవారిగా ప్రవేశపెట్టి అమలు చేయనున్నారని తెలిపారు. కాంగ్రేస్‌పార్టితోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాంపురం గ్రామశాఖ అద్యక్షులు ఎల్లంకి సాయికుమార్, మండలపు శ్రవణ్, నాయకులు, తదితరులు వారి వెంట ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా



*గార్ల, జనవరి1 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భక్తులు సోమవారం 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు స్వామి, అమ్మవారలకు వేదమంత్రోత్సరణాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు ఆలయంలో స్వామివారికి. అమ్మవారలకు పూలమాలలు, పట్టువస్త్రాలు సమర్పించగా అర్చకులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, భక్తులు భక్తిశ్రద్ధలతో 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసా నిర్వహించారు. ప్రతియేటా శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రతియేటా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 108సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుందని భక్తులు వేమిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదం స్వీకరించి స్వామివారి, అమ్మవారల కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, పుల్లఖండం కనకశేఖరం, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, మాణిక్యమ్మ, భక్తజన మండలి జక్కుల పాండురంగారావు, తదితరులున్నారు.



## మహబూబాబాద్ వార్త




మహబూబాబాద్, తొర్రూరు

## ఊర కుక్కల, కోతుల స్వైర విహారం

-గ్రామాల్లో విచ్చలవిడిగా దర్శనమిస్తున్న కోతులు.. ఊర కుక్కలు

-చిన్నపల్లలు, వృద్దులపై పలుమార్లు దాడులు

-అధికారులు దృష్టిసారించి అరికట్టాలనిన వేడుకుంటున్న ప్రజలు



*మరిపెడ,జనవరి1,ప్రభాతవార్త*

మున్సిపాలిటి కేంద్రంతో పాటు వివిధ గ్రామాల వీధుల్లో ఊర కుక్కలు, కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. ఊరకుక్కలు, కోతులను నియంత్రించే చర్యలు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇంత జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మున్సిపాలిటి అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని వారు వాపోతున్నారు. రోడ్లపై వెళ్తున్న చిన్నపిల్లలు, వృద్దులు, మూగ జీవాలైన మేకలు, ఆవులు, గేదెలపై పలుమార్లు దాడులు చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా గుంపులు,గుంపులుగా గ్రామాల వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. భారీ శబ్ధాలతో అరుస్తూ పరుగులు పెడుతున్నాయి. ఉదయం పూట విద్యార్థులు రోడ్లపై పాఠశాలకు వెళ్తున్న క్రమంలో కోతులు గాయపర్చిన సంఘటనలు కోకోల్లలుగా ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులను కుక్కలు వెంబడిస్తూ పరుగులు పెట్టిస్తూ వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. రోడ్లపైకి పనుల నిమిత్తం ప్రజలు వెళ్లాలంటే ఏ మూల నుండి ఏ కుక్క, ఏ కోతి వస్తుందోనన్న భయంతో బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లబోస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటి అధికారులు, జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న ఊరకుక్కలు, కోతులను నియంత్రించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రవీణ్‌కుమార్



*మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దంపతులకు సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్ పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని 2024సంవత్సరంలో అంతా శుభం కలుగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మురళినాయక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తారని తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మొదటిస్థానంలో నిలబెడుతాడని ధీమా వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం కొత్త సంవత్సరంతోనే మొదలుపెట్టి నియోజకవర్గాన్ని సువర్ధ అక్షరాలతో లిఖిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట 10వ వార్డు కౌన్సిలర్ శ్రీను, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, శక్రు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తొర్రూరు,జనవరి 01,ప్రభాతవార్త



డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఆయా గ్రామాల్లో నిర్వహించుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. చిన్నాపెద్దా ఉత్సాహంగా ఆడిపాడారు. యువతీ,యువకులు అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఇండ్ల నుంచి బయటకు వచ్చి పరస్పరం న్యూ ఇయర్ విషెస్ చెప్పుకొన్నారు. మిఠాయిలు పంచడంతో పాటు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బైక్‌లపై తిరుగుతూ సందడి చేశారు. డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ మైమరిచిపోయారు. 2024ను ఆహ్వానిస్తూ ఇంటి ముంగిళ్ళలో మహిళలు ముగ్గులు వేశారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతులు చేసిన నృత్యాలు ఆద్యంతం అలదించాయి. పట్టణంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఒక్కచోట చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అన్నదానం మహాదానం

తొర్రూరు,జనవరి 01,ప్రభాతవార్త



అన్నదానం మహాదానం అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో ఆత్మసంతృప్తిగా ఉంటుందని పద్మ కిరాణం నిర్వాకుడు వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ప్రజలకు తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ప్రతి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మొబైల్ వాటర్ వెహికల్‌ను ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న దొడ్డ శీను ను పలువురు అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దొంగరి శంకర్, దొడ్డ సునీత, నంగునూరు నాగన్న, శశి కుమార్, రుచిత, అనుషు, మారుపెల్లి రవి, నిమ్మల చరణ్, రవి, శేఖర్, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు, జనవరి 1 - ప్రభాతవార్త:

నూతన సంవత్సర ప్రవేశాన్ని పురస్కరించుకొని సోమవారంవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలుసుకొని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కలిసి మెలిసి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంఓఇంచారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి కోటేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, చాపలమడుగు నరసింహారావు, లచ్చు నాయక్, తాళ్లూరి అచ్చయ్య, గోపు రామకృష్ణ, పవన్, ధరావత్ చందా, పోగుల శ్రీను పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

జూలూరుపాడు, జనవరి 1 - ప్రభాతవార్త:

నూతన సంవత్సర వేడుకలను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి పిల్లలు పెద్దలు, యువకులు 2023వ సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువత కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతించి సంబురాల్లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కేకులు కొనుగోలు చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, నరసింహారావు, నవీన్‌లు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:

రాజ్‌మహ్మద్ జాన్‌బీ స్వచ్ఛంద సేవా సంస్థ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖమ్మంలోని తన నివాసంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రజాక్ కుటుంబ సభ్యులందరి సహకారంతో ఏర్పాటైన ట్రస్టు ఆధ్వర్యంలో మొట్టమొదటి సారి రుద్రంపూర్ గ్రామంలో ఫ్రీజర్ బాక్స్ ఫ్రీ సర్వీస్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, ట్రస్టు చైర్మన్ పాషా, జునెద్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండీ రజాక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:

దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలను పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఖాజామియా, కొమ్మరాజు విజయ్, రాము నాయక్, నవభారత్ కోటి, భీమా, బాబు, సాంబయ్యలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

నెల్లికుదురు, జనవరి 1, ప్రభాతవార్త



మానుకోట ఎంపి మాలోతు కవిత జన్మధినంను పురష్కరించుకుని కవితమ్మ యువసేన ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వ అస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కొయ్యేడి వెంకటేశ్వర్లు, కనుకం మహేందర్, బత్తిని అజయ్ గౌడ్, పొన్నం రామ గౌడ్, బాలాజీ నాయక్, కాటమల్ల సతీష్, గొడుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టాపనకు తరలిరండి

నెల్లికుదురు,జనవరి 1, ప్రభాతవార్త

ఈ నెల 3న బుధవారం ఉదయం 10గంటల 55 నిమిషాలకు మండలంలోని రత్తిరాంతండ దర్గమ్మగుడి సమీపంలో నెలకొల్పబోతున్న అంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టాపనకు ఆంజనేయస్వామి భక్తులు, మండల ప్రజలు, తండా వాసులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయడానికి తరలిరండని రత్తిరాం తండ సర్పంచ్ గుగులోతు బిక్కునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమం వేదపండితుల వేదమంత్రముల మద్య అంగరంగ వైభోవంగా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప నామ స్మరణతో ఊరేగింపు

ఇనుగుర్తి, జనవరి 1, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో నూతన సంవత్సరంను పురష్కరించుకుని అయ్యప్ప మాలదారు భక్తిశ్రద్దలతో అయ్యప్ప విగ్రహాన్ని రథంపై ఉంచి మేళతాళాలతో అంగరంగ వైభోవంగా ఊరేగింపు నిర్వహించారు. గురుస్వాములు బొబ్బల ఎల్లయ్య, వడపల్లి కొండయ్య, గుండ్ల సుధాకర్, మద్దెల కరుణాకర్, బొమ్మెర సంపత్, పోలోజు శ్రవణ్, చెడుపాక శ్రీనివాస్, నాయిని కుమార్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూత్‌క్లబ్ కార్యవర్గం ఎంపిక

ఇనుగుర్తి, జనవరి 1, ప్రభాతవార్త



మండలం లోని చెట్లముప్పారం గ్రామంలో సోమవారం యంగ్‌స్టార్ యూత్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొళ్ళ అనీల్, ఉపాధ్యక్షులుగా మార్గం మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల ఉమేష్, కార్యదర్శి ఈడుపు వేణు, కోశాధికారిగా జక్కుల యాకన్న, ప్రధాన సలహాదారుడు ఏకాంబ్రం, జక్కుల రాజ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నూతన సంవత్సర సంబురాల సందడి

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**

గూడూరు మండలంలో 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల ప్రజలు సందడి చేసారు. అన్ని గ్రామాల్లో ఈ వీడ్కోలు, స్వాగత పంబురాల సందడి నెలకొంది. యువకుల నుండి పెద్దల వరకు బ్యాచ్‌లుగా ఏర్పడి విందులు వినోదాల్లో పాల్గొన్నారు. కేరింతలు కొడుతూ నృత్యాలు చేసారు. కేక్‌లు కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎవరి గోల వారిదన్నట్లుగా ఒకవైపు కేరింతల సందడి కొనసాగుతుండగానే మరోవైపు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముద్రించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే పనితో ఆదివారం అర్థరాత్రి వరకు కూడా కొంతమంది బిజీబిజీగా గడిపారు. మరోపక్క మండల కేంద్రంలో పోలీసులు తమ హడవాడి తాము కానిచ్చారు. రాత్రి 8 గంటలకే ఎస్ఐలు రాణాప్రతాప్, ప్రవల్లికల ఆధ్వర్యంలో రోడ్డుపైకి చేరుకున్న పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ టెస్టులు కొనసాగించారు. బస్టాండ్ సెంటర్‌లో తమ అడ్డా పెట్టిన పోలీసులు ఆ మార్గంలో వెళ్లే వాహనాలన్నింటినీ



నిలిపి వాహనాదారులను పరీక్షించారు. కుటుంబ సభ్యులతో వెళ్లే వారిని మాత్రం వదిలేసారు. మొత్తం పది మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. అర్థరాత్రి తర్వాత రోడ్లపైకి చేరుకున్న జనం హ్యాపీ న్యూఇయర్ నినాదాలు చేసారు. బాణాసంచా పేల్చి నృత్యాలు చేసారు. పరస్పర ఆలింగనాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇక ఇళ్ల ముందు సోమవారం తెల్లవారుజాము నుండే రంగవల్లుల సందడి కనిపించింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రంగురంగుల ముగ్గులు వేయడంలో పోటీ పడ్డారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం అర్థరాత్రి వరకు అటు మద్యం దుకాణాల వద్ద ఇటు బేకరీల వద్ద జన సందోహ సందడి కనిపించింది.




## చర్చిలో నూతన సంవత్సర వేడుక



**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

కేసముద్రంలోని ఎన్టీఆర్ నగర్‌లో అగాసే ఫుల్ గాస్పల్ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుక నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోపిస్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కృతజ్ఞత స్తుతి కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పిల్లి ముత్తయ్ ప్రార్థనలు చేసారు. కర్ర నర్సింహారెడ్డి, దాసరి ఏకాంబరంచ పూస అంజయ్య, కిరణ్, పవన్, క్రాంతి, సంతోష్, సారయ్య, సరిత, జీవమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కేసముద్రం మండలానికి చెందిన పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం మానుకోటకు తరలివెళ్లిన వీరు ఎమ్మెల్యేకు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలిసంఘం గౌరవ అధ్యక్షుడు చిలకమూరి వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, వన్నాల సాగర్, చలమల్ల కిరణ్, నక్క భాస్కర్, పోప గౌరవ అధ్యక్షుడు పరికిపండ్ల అశోక్, ఆలయ కమిటి చైర్మన్ ముల్క కృష్ణమూర్తి, సామల నర్సయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, కళ్లెం శ్రీనివాసరెడ్డి, కొనకటి మహేందర్, కొడారి నాగేంద్రబాబు తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## నేడు గూడూరుకు ఎమ్మెల్యే రాక

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలో ఈనెల 2న జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలు మంగళవారం మండలంలోని ఆరు గ్రామాల్లో ఉండగా గూడూరు మండల కేంద్రంలో కూడా గ్రామసభ నిర్వహించనున్నారు. గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఈ గ్రామసభ జరగనుండగా ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరవుతారని, గ్రామపంచాయతి పరిధిలోని ప్రజలు గ్రామసభకు తరలివచ్చి తమ ధరఖాస్తులను అందజేయాలని కోరారు.

# ఘనంగా మల్యాల అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం





**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలోని ఒర్రెగడ్డలో గల హరిహర అయ్యప్ప స్వామి వారి ఆలయం 7వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ స్థాపకులు గురు స్వామి మిట్టపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగి న ఈ మహోత్సవం కార్యక్రమంలో భాగం గా శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అలంకరణ జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు, అరట్టు మహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతేకాకుండా పంచామృత అభిషేకాలు, అన్నదానం నిర్వహించి సాయం త్రం మెట్ల పూజను వైభవంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప దీక్ష స్వాములతో పాటు పలువురు భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, మాజీ ఎంపిటిసి దూస వెంకన్న తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆలయ పూజారులు రోహిత్ శర్మ, కర్షణ పాండే, శివ కాంత్ పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పడిన రాజ్యలక్ష్మి కాలనీ ప్రారంభోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన రాజ్యలక్ష్మి కాలనీ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. మాజీ కౌన్సెలర్, సీనియర్ ప్రజా నాయకుడు గాజుల రాజమల్లు ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం వేళ సింగరేణి మెడికల్ కాలేజీ పక్కన నూతనంగా ఈ కాలనీ ఏర్పాటు జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహాంకాళి స్వామి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రాజమల్లు దంపతులు, కాలనీవాసులు వేద మంత్రోచ్ఛరణలతో నూతన కాలనీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మాట్లా డుతూ కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ల కల్వచర్ల కృష్ణవేణి, కాల్వ స్వరూప శ్రీనివాస్, సాగంటి



వంకర్, దాతు శ్రీనివాస్, పులేందర్, దుబాసి లలిత మల్లేష్, నాయకులు, కాలనీవాసులు కచ్చుకాయల సదానందం, గాజుల హరీష్, దబ్బెట శంకర్, ఉరవకొండ రమేష్, కెపి రాజ్‌కుమార్, శంకర్, రమేష్, సమ్మయ్య, రాజేందర్, బేబీ శ్రీనివాస్‌తోపాటు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకులు తుమ్మనపల్లి జన్మదినవేడుకలు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు,నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు తన నివాసంలో.సీనన్న యువ సేనా నాయకులతో కలిసి కేకు కట్ చేశారు.అనంతరం కరీంనగర్‌లోని నియో హెల్పింగ్ హ్యాండ్స్ లో అనాథ పిల్లలకు పండ్లు ,నిత్యావసర సరుకులను అందజేశారు.కరీంనగర్ లో మాజీ ఎంపీ వినోద్ కుమార్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,సర్దార్ రవిందర్ సింగ్ ,చల్లా హరిశంకర్ శ్రీనివాసరావు కు శుబాకాంక్షలు తెలయజేవారు.ఈ కార్యక్రమంలో దొంత సాగర్,పెద్దపల్లి అజయ్,గుంటి మధుకర్,తమ్మనవేని రాజు,గూడ సందీప్,సాగర్ రావు,నిస్సా ర్,పార్నంది నాగరాజు,గణేశ్,ఒర్సు కుమార్,గంగిపల్లి సదానందం,అనోద సరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## కేక్ కట్ చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా
## కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉన్నతాధికారులు కాంట్రాక్టర్లు

ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్

నూతన ఆంగ్ల సంవత్సరం 2024ను పురస్కరించుకుని సోమవారం బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొని కేక్ కట్ చేసి అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లు కమిషనర్‌కు పుష్ప గుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి. ఆర్‌డిఓ రమేష్, బల్దియా సిఎంహెచ్ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, డిపిఆర్ఓ ఆయూబ్ ఆలీ, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, డిపిసి ప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కుడా సెక్రటరీ మురళీధర్‌రావు, వెటర్నరీ అధికారి డా.గోపాల్‌రావు, ఈఈలు శ్రీనివాస్ సంజయ్ కుమార్, జాక్ అధ్యక్షులు గౌరి శంకర్, పర్యవేక్షకులు ఆనంద్, సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీపీ అంబర్‌కిషోర్ ఝూ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వెస్ట్‌జోన్ పోలీసులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నూతన సంవత్సర వేడుకలు, సీపీ అంబర్ కిషోర్ ఝూ జన్మదినం సందర్భంగా వెస్ట్‌జోన్ పోలీసులు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ, సీఐలు ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, వెస్ట్‌జోన్‌పరిధిలోని ఎస్ఐలు రఘుపతి, మహేందర్, ప్రవీణ్ తదితరులు సీపీ అంబర్‌కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు, మిఠాయిలను



అందించారు. ఈసందర్భంగా సీపీ జన్మదినం తోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియచేశారు. ఈసందర్భంగా సీపీ అంబర్‌కిషోర్ ఝూ మాట్లాడుతూ అధికారులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సాహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి ఉంటుందని, అలాగే ప్రజలకు పోలీ సులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వ హించా లని సూచించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:

కాజీపేట బాపూజీనగర్ అల్ఫాఒమేగా చర్చిలో ఆర్చ్ బిషప్ జాన్ మార్కండేయ రోజ్‌మేరీలు ఏర్పాటు చేసి నూతన సంవత్సర వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ బిషప్‌జాన్ మార్కండేయ రోజ్ మేరీల ఆహ్వానం మేరకు సభాధ్యక్షులు రెవరెండ్ నిఖిల్ జాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అప్పా ఒమేగా చర్చి క్రైస్తవ సోదరులకు కలుసుకొని సంఘ సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో గత ప్రభుత్వాల వల్ల క్రైస్తవ సోదరులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని, నూతన సంవత్సరంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో శుభాలే జరుగు తాయని, మైనార్టీలకు అండ దండలుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్రంలో లాగే దేశంలో కూడా మార్పు రావాలని కోరుతూ క్రైస్తవ సోదరులు ప్రార్థనలలో ఉండాలని, అన్ని వర్గాల ప్రజలను సమాన దృష్టితో సెక్యూలర్ భావాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు సయ్యద్ విజయ, రజాలి, జక్కుల రవీందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంఐవీ సమత రాజు, డాక్టర్ అనిల్, మహమ్మద్ అంకూస్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి నాగరాజు, పాల్గొన్నారు.

# కేటిఆర్‌ను కలిసిన దాస్యం

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కె.టి. రామరావును మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ కలిసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. తదనంతరం కేటి ఆర్‌ను నూతన సంవ త్సరంలో హనుమకొండ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తల్తో నూతనోత్సాహం నింపాలని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

# బల్దియా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

## కేక్ కట్ చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్‌పాషా

ప్రభాతవాత, వరంగల్ :

నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకొని సోమవారం వరంగల్ బల్దియా కమిషనర్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా కేక్ కట్ చేసి ఉద్యోగులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్లు, అధికారులు కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్‌డీఓ రమేష్, బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ రమేష్, డీపీఆర్ఓ అయూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామమందిర అక్షింతల పంపిణి

పరకాల, జనవరి 1, ప్రభాతవార్త

ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట రోజు ప్రతి హిందువూ దీపావళి జరుపుకోవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతలను సోమవారం పరకాల పరకాల పట్టణంలో పూజలు నిర్వహించి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో భవ్యరామ మందిర నిర్మాణం ప్రతి ఒక్క హిందువు కల అని అన్నారు. అయోధ్య నుండి తీసుకువచ్చిన పూజిత అక్షింతలు ప్రతి ఇంటి గడపగడపకు ప్రతి హిందూ ఇంటికి చేరవేస్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో జరుగభోయే రాముని ప్రాణ ప్రతిష్ట రోజు తమ పూజా గదిలో పూజాది కార్యక్రమాలు చేసి పూజిత అక్షంతలు తమ తలపై వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిరుపతి, వేణు, మహేష్, మామిళ్లపల్లి సారంగపాణి, వేలిశెట్టి శారధ, శ్రీకాంత్‌స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

మహబూబాబాద్,జనవరి1,ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవర్ కేక్ కట్‌చేసి జిల్లా పోలీసులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతన లక్ష్యాలను నిర్ధేశించుకొని పనిచేయాలన్నారు. గడిచన సంవత్సరం పోలీస్‌శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, అధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది యొక్క పూర్తిస్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహదపడిందన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మద్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండే అవకాశం ఉంటుందన్నారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంభిస్తూ ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే పిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పిలు విజయ ప్రతాప్, తీర్థాల సత్యనారాయణ, గంద్రతి మోహన్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్ రెడ్డి

## పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క

ములుగు, జనవరి 1, ప్రభాతవార్త :



రాష్ట్ర గవర్నరర్ తమిళసై సౌందర రాజన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హైదరాబాద్ రాజ్ భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో గవర్నర్‌తో పాటు, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

# కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం

మొదటి పేజి తరువాయి :



జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్స వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్త సంవత్సరానికి అంబు రాన్నంటేలా సంబురాలతో స్వాగతం పలికారు. డిస్కోలైట్లు, డీజే సౌండ్లతో ఆంన ఒదంగా గడిపారు. రాత్రి పన్నెండు గంటలకు కేక్ కట్ చేసి నృత్యాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి ఎదుట అందమైన రంగవల్లులతో ముగ్గులు వేశారు. నూతన సంవ త్సరం సంద ర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. చర్చిలలో ప్రార్థనలు చేశారు. జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులను కలిచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

